
యూసుఫ్‌గూడలో జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్


ఖైరతాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం పారిశుధ్య కార్మికులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


ఆనంద్‌నగర్‌లో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, ఓం కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎస్‌కే.రాజు, పేగడ ఆకాష్, పోతురాజు నర్సింగ్ రావు, శ్రీనివాస్ నాను తదితరులు


సత్యం టాకీస్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఘనంగా రిపబ్లిక్ డే

గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, బస్తీలు, కాలనీలు, ఆస్పత్రులు, వివిధ పార్టీల కార్యాలయాలపై త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాగంటి గోపీనాథ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు.

- బేగంపేట/ ఎర్రగడ్డ/ బంజారాహిల్స్/ అమీర్‌పేట/ పంజాగుట్ట/ ఖైరతాబాద్ / వెంగళ్ రావునగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)


ఫిలింనగర్‌లో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేత నర్సింగరావు తదితరులు


ఫిలింనగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ నాయకులు


వెంగళరావునగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సమితి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్, సమితి ప్రతినిధులు


జనసేన మోతినగర్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాదారం రాజలింగం, నాయకులు


మధురానగర్ కాలనీలో సెల్యూట్ చేస్తున్న పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, డీఎన్ఆర్ మిత్రమండలి సభ్యులు


వెంగళరావునగర్‌లో జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొన్న పి.వి.రవిశేఖర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది అన్వర్ ఖాన్, హైకోర్ట్ న్యాయవాది లక్ష్మీకాంతరావు


కేబీఆర్ పార్కు, ఫిక్కీ, ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


మోతి నగర్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నగర ప్రధానకార్యదర్శి దూడల రవిగౌడ్, నాయకులు రమేష్ నాయక్, సలాం, హనుమంతరావు, రఘునాయక్ తదితరులు


గణతంత్ర వేడుకలలో విద్యార్థుల విన్యాసాలు


ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు


ఇందిరా నగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


జూబ్లీహిల్స్‌లోని లోక్‌జనశక్తి వికాస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు వికాస్, మోహన్‌రావు, శ్రీనివాస్


గణతంత్ర వేడుకల్లో వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు


కుందన్‌బాగ్ మణిదీప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కాలనీవాసులు


ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో గణతంత్ర వేడుకల్లో డాక్టర్లు అనిత రాయిరాల, సుధారాణి, పద్మజ, వెంకటసుబ్బయ్య తదితరులు


సనత్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి


గ్రంథాలయ చౌరస్తాలో జెండా ఎగురవేసిన కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకులు


వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థల ఆవరణలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ప్రముఖ డిప్లొమాట్, రాయబారి డాక్టర్ దీపక్ వోహ్రా, విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రాజా తదితరులు


హెచ్‌ఎండీఏ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కమిషనర్ సర్పరాజ్ అహ్మద్, జాయింట్ కమిషనర్ శ్రీవత్స కోట, సెక్రటరీ పి.చంద్రయ్య తదితరులు


మోడల్‌కాలనీ వెల్ఫేర్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కాలనీ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, తదితరులు


సనత్‌నగర్ జెక్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

బాలికను వేధిస్తున్న కుటుంబంపై కేసు

బంజారాహిల్స్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చట్ట విరుద్ధంగా మైనర్‌తో తప్పుగా ప్రవర్తించాడు. అనంతరం ఆమెనే వివాహం చేసుకొని లైంగికంగా, అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో నివసించే ఓ బాలిక(16) చదువుకుంటుంది. ఈమెపై గతేడాది సినీపరిశ్రమలో లైట్‌మెన్‌గా పనిచేసే ఆనంద్ కన్నేశాడు. ఓసారిగదిలో ఉన్న బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం ఇరు కుటుంబ సభ్యులకు తెలిసింది. ఇరువైపులా ఒత్తిడితో బాలిక ఆనంద్‌ను వివాహం చేసుకుంది. అప్పటి నుంచి ఆనంద్ లైంగికంగా ఆమెను వేధిస్తున్నాడు. అత్తింటివారు రూ.20 లక్షలు అదనపు కట్నం తేవాలని ఇబ్బంది పెడుతున్నారు. వారితో వేగలేక బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

31 నుంచి 'రామాయణ కల్పవృక్షం' నృత్యోత్సవం

బంజారాహిల్స్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరాముడి ఆధ్యాత్మిక చైతన్యాన్ని మానవ జీవనంలోకి తీసుకురావడమే లక్ష్యంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు మాదాపూర్‌లోని సీసీఆర్‌టీ క్యాంపస్‌లో రామాయణ కల్పవృక్షం పేరిట సంగీత, నృత్య మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రముఖనర్తకి డాక్టర్ ఆనందశంకర్ జయంత్ తెలిపారు. శంకరానంద కళాక్షేత్రం, నాట్యారంభ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవం.. భారతీయ సంప్రదాయ కళలు, కళారూపాల జ్ఞానాన్ని ప్రతిబింబించనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాన్ని ఎంపీ తేజస్వీసూర్య ముఖ్యఅతిథిగా రానున్నారు. 'రామరస' కళానుభూతి, భక్తి సమ్మిళితమైన ప్రదర్శనల సమాహారం ఉంటుందన్నారు.

చెస్‌తో చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల

బంజారాహిల్స్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చెస్‌తో చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు వారు మానసికంగా దృఢంగా ఎదిగేతుందుకు తోడ్పాటును అందిస్తుందని మాజీ వరల్డ్ చెస్ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌కు చెస్‌ట్రైనర్‌గా వ్యవహరించిన వెంకటాచలం శరవణన్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్‌అకాడమీలో 10రోజులుగా నిర్వహిస్తున్న చెస్ శిక్షణా శిబిరం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరవణన్ మాట్లాడుతూ ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులైన సూపర్ ట్విన్స్ అమయ అగర్వాల్, అనయ్ ఆగర్వాల్ యూరప్‌లో జరిగిన చెస్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలవడం గొప్పవిషయమన్నారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య, కోచ్ లు శీతల్, భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు.. ఇద్దరిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న ఇద్దరిపై కేసు నమోదైంది. ఫిలింనగర్ జ్ఞానీజైల్‌సింగ్‌నగర్‌లో సర్వే నెంబరు 403/పీ లో ప్రభుత్వ స్థలం ఉంది. అందులో నిర్మాణాలు జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. వెంటనే పరిశీలించగా సలీం, నషీద్‌అనే వ్యక్తులు బేస్‌మెంట్ కడుతున్నట్లు తేలింది. రెవెన్యూ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచంలో అత్యంత గొప్పది భారత రాజ్యాంగం

- సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి
- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి


జాతీయ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, వేదికపై మల్లేపల్లి లక్ష్మయ్య, సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి సుదర్శన్ రెడ్డి, అతిథులు

బోరబండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలలోని భారత రాజ్యాంగం అత్యంత గొప్పదని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సెంటర్ ఫర్ దళిత స్టడీస్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓర్పి రచించి రూపొందించిన రాజ్యాంగంలో మంచి, చెడులు ఉన్నాయని ఆనాడే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వివరించారన్నారు. పాలకులు మంచి వారైతే రాజ్యాంగం మంచిగా ఉపయోగపడుతుందని సూచించారు. రాజ్యాంగ ఫలితాలు అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం మాట్లాడుతూ నేటి పాలకులు రాజ్యాంగం లేకుంటే బాగుండని అనుకుంటున్నారు. కానీ ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే దేశంలో విద్యా వ్యవస్థ 80శాతం ప్రైవేట్ పరమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నతవిద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల కల్పించాలని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. గతంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్‌లో తీర్మానించినప్పటికీ తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు.

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై హైదరాబాద్ విద్యార్థి

19 శిఖరాలు అధిరోహించిన విశ్వనాథ్ కార్తికేయ


అకోంకగ్వాపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్ కార్తికేయ

బాలానగర్, జనవరి26 (ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ. 16 ఏండ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా(6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటివరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసీజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎట్‌సీ 1,2, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిల్‌మంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.

ఆలిండియా టెన్నిస్ రన్నరప్ లక్ష్మీశ్రీ



ట్రోఫీతో లక్ష్మీశ్రీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి దండు లక్ష్మీశ్రీ రన్నరప్‌గా నిలిచింది. కొచ్చిలో జరిగిన ఈ పోటీల ఫైనల్లో లక్ష్మీశ్రీ 4-6, 1-6తో పూజా ఇంగాలే (మహారాష్ట్ర)పై చేతిలో ఓడింది. అంతకు ముందు జరిగిన సెమీస్‌లో లక్ష్మీశ్రీ 6-2, 6-1తో సోనాల్ పాటిల్ (మహారాష్ట్ర)పై గెలుపొందింది.

హన్మంతరావును పరామర్శించిన తలసాని

అమీర్‌పేట, జనవరి (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు సోదరుడు(47) ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బీజేజేఆర్ నగర్‌లోని ఆయన నివాసానికి చేరుకుని మృతదేహంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మంతరావు, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, కట్టా బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


కోట నీలిమ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ, బీఆర్‌ఎస్ మహిళలు

కాంగ్రెస్‌లో చేరిన పలువురు మహిళలు

అమీర్‌పేట, జనవరి (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరి బస్తీ, వెంకటేశ్వర స్వామి టెంపుల్ వీధి, ఈడబ్ల్యూఎస్ కాలనీ కి చెందిన 106 మంది మహిళలు ఆదివారం నియోజకవర్గం ఇంచార్జ్ కోట నీలిమ సమక్షంలో కండువాలు కప్పుకుని కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోకి భారీ చేరికలకు కృషి చేసిన డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, గుడిగే సత్యనారాయణ, ఆండాళ్‌ను నీలిమ అభినందించారు.

ఖైరతాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఖైరతాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సింగరి సుదర్శన్ జయంతి సందర్భంగా ఖైరతాబాద్ గ్రంథాలయ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లక్డీకాపూల్ శ్రీకర ఆస్పత్రి సౌజన్యంతో జరిగిన ఈ శిబిరంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రస్తుత చైర్మన్ సింగరి రాజ్‌కుమార్‌తో పాటు బీజేపీ నాయకురాలు వీణా, మాధురి ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.


సుభాష్ రోడ్డులోని నాగెల్లి దుర్గయ్య ప్రాథమిక పాఠశాల వద్ద సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ తదితరులు


చిలకలగూడలో కార్పొరేటర్ సామల హేమ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా తదితరులు


సంజీవపురంలో కార్పొరేటర్ కంది శైలజ, సుంకు రామచందర్ తదితరులు


ఓల్డ్ గాంధీనగర్‌లో ఎమ్మెల్యే శ్రీగణేశ్ తదితరులు

భారత్ మాతాకీ జై..

ఘనంగా గణతంత్ర వేడుకలు

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవరాల్లో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలు, బస్తీల్లో, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. 'భారత్ మాతాకీ జై.. బోలో స్వతంత్ర భారత్‌కి జై' నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. కంటోన్మెంట్, సనత్‌నగర్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీగణేశ్‌తో పాటు కార్పొరేటర్లు తమ తమ ప్రాంతాల్లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

- (ఆంధ్రజ్యోతి, సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ల బృందం)


మెట్టుగూడలో కార్పొరేటర్ రాసూరి సునీత


ఎంజీ రోడ్డు కస్తూర్బా నగర్ వద్ద.. కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ తదితరులు



సీతాఫల్‌మండిలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వరరావు, సురేష్‌లాల్


ప్యాట్నీ బెల్సన్ తాజ్‌మహల్ హోటల్ వీధిలో వెండర్స్ అసోసియేషన్ హరి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తదితరులు


పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మందకృష్ణ మాదిగ


మేడిబావిలో చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత బొల్ల సుమిత్‌యాదవ్


సీతాఫల్‌మండిలో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు


చిలకలగూడలోని గాంధీ విగ్రహం వద్ద టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్, జీవీ కృష్ణ తదితరులు


చిలకలగూడ బీజేపీ కార్యాలయం వద్ద.. మేకల చంద్రశేఖర రావు, సీఐ అనుదీప్


మారేడుపల్లి మహాత్మాగాంధీనగర్‌లో బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ



గుండా ఈశ్వరయ్య ప్రభుత్వ పాఠశాలలో రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీర సుచిత్ర తదితరులు


వెంకట్‌నగర్ బస్తీలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


నల్లగుట్ట చుట్టాల బస్తీలో బీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు సతీష్ తదితరులు


సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘం భవనంలో.. సంఘ అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్ తదితరులు


కలాసీగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద.. కాంగ్రెస్ నేత మంద సురేష్, సనత్‌నగర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్‌కుమార్


కంటోన్మెంట్ పరిధిలోని డైమండ్ పాయింట్ వద్ద.. బీఆర్ఎస్ నేత గజ్జెల నగేష్ తదితరులు



బోయిన్‌పల్లి పీఎస్ వద్ద ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఐ సర్దార్ నాయక్, ఎస్‌ఐలు నాగేంద్రబాబు, శివశంకర్, గిరిధర్ తదితరులు


సీతారాంపురం కాలనీలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్


చుట్టాల బస్తీ యూపీహెచ్‌సీలో డాక్టర్ ఫణి తదితరులు


బొల్లారంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి


తుకారాంగేట్‌లో యూత్ అసోసియేషన్ సభ్యుడు రవికుమార్ తదితరులు


చిలకలగూడ రైల్వే విద్యా విహార్ స్కూల్‌లో మౌనిక అగర్వాల్ తదితరులు


సికింద్రాబాద్ సివిల్ కోర్టులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జడ్జిలు, న్యాయవాదులు


జబ్బార్ కాంప్లెక్స్ వద్ద యువశక్తి ఆటో డ్రైవర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


వారాసిగూడ చౌరస్తాలో బీజేపీ కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్, బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్


బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్


తార్నాకలోని క్యాంపు ఆఫీసు వద్ద జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి


లాలాపేట్‌లోని విజయా డెయిరీ ఆవరణలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో...


బోయిన్‌పల్లిలో ప్రత్యేక వేషధారణలో చిన్నారులు


నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళా సీనియర్ సిటిజన్లు

సీనియర్ సిటిజన్ల హక్కులపై ఉద్యమిస్తాం

అడ్డగుట్ట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ సిటిజన్ల మహిళా హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని తుకారాంగేట్ వెంకట్‌నగర్ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బాలమణి అన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మహిళా సీనియర్ సిటిజన్ల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ, వెంకట్ నగర్ బస్తీలో వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసిన సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ సభ్యులు శకుంతల, శ్యామల, రజియా, లక్ష్మమ్మ, ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై

నగర విద్యార్థి

- 19 శిఖరాలు అధిరోహించి సత్తా చాటిన 16 ఏళ్ల విశ్వనాథ్ కార్తికేయ

బాలానగర్, జనవరి26 (ఆంధ్రజ్యోతి):ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ. 16 ఏళ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా (6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటి వరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరోప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసీజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎట్‌సీ 1,2, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.


అకోంకగ్వా శిఖరంపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్ కార్తికేయ

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఆనంద్‌బాబు


ఆనంద్‌బాబు

బోయిన్‌పల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దేశంలో అతిపెద్ద మార్కెట్ అయిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు చైర్మన్ పదవి విషయంలో కొంతకాలంగా ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం చాలామంది పైరవీలు చేశారు. ఈ క్రమంలో యార్డు చైర్మన్‌గా ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్‌గా దుడ్డు దేవేందర్ అలియాస్ దేవుడు, సభ్యులుగా అంకాల సాయిశరత్, దోమల సంతోష్ కుమార్, సంతు జూలియాస్, సీఎం రామన్, బుచ్చన్‌పల్లి కృష్ణారెడ్డి, కాసారం దుర్గేష్ గౌడ్, సిద్దాపురం ఆకాష్‌రెడ్డి, అంజాద్ పాషా, నల్లోల రాజేందర్, ఎండీ అస్లాం సోఫీ, ఎల్పీ గౌతమ్, ఎస్ ప్రభాకర్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అదేవిధంగా హైదరాబాద్ డీసీసీబీ చైర్మన్, హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, పబ్లిక్ గార్డెన్స్, జీహెచ్ఎంసీ మేయర్ కమిటీలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. దీంతో ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో చాలాకాలం తరువాత సందడి వాతావరణం నెలకొంది.

రాజ్యాంగ స్ఫూర్తితోముందడుగు వేయాలి

బౌద్ధనగర్, జనవరి26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం ముందడుగు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. ఆదివారం సీతాఫల్‌మండిలో అంబేడ్కర్ విగ్రహానికి డీబీఎఫ్ ఆధ్వర్యంలో పదవవారం జ్ఞానమాలను వేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ, డాక్టర్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర వేడుకలు జరుపుకుం టామన్నారు. రాజ్యాంగ అందించిన హక్కుల అమలు కోసం పోరాడలన్నారు. కార్యక్రమంలో వెంకటమ్మ, విజయలక్ష్మి, శారద, కవిత, చిత్ర తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు తదితరులు

భారీ త్రివర్ణ పతాక ర్యాలీ

పద్మారావునగర్,జనవరి26(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలో మాదిగల ఐక్య జేఏసీ, మక్తల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 వేల అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, పార్టీల నాయకు లు, మహిళలు వంద ల సంఖ్యలో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.